# ఖమ్మం గుమ్మంలో సరికొత్తగా రూ.20ల క్లినిక్

## డా. కావ్య హాస్పిటల్స్ ద్వారా వైద్య సేవలు

- ప్రతినెలా ఆఖరి ఆదివారం రూ.20లకే కన్సల్‌టేషన్ ఫీజు
- డా.కావ్యచంద్ యాలముడి ఆధ్వర్యంలో అధునాతన వైద్య సేవలు
- షుగర్, బీపీ, థైరాయిడ్, క్రిటికల్ కేర్, ఐసీయూ, జనరల్ వ్యాధుల ప్రత్యేక వైద్య సేవలు
- జిల్లాలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా వైద్య పరీక్షల రిపోర్టులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రారంభించిన అనతి కాలంలోనే అందరి అంచనాలకు మించి విజయవంతంగా ముందుకెళుతూ.. ఖమ్మం ప్రయివేటు వైద్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్న డా.కావ్య హాస్పిటల్స్ ఎమర్జెన్సీ, మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో కేవలం రూ.20లకే అన్ని రకాల వ్యాధులకు కన్సల్‌టేషన్ ఫీజుతో రోగులకు మరింత వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించినట్లు కావ్యహాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యాలముడి, చైర్మన్, మేనేజ్‌మెంట్ రవీందర్ యాలముడి, ప్రసూన పారుపల్లి కెరటం మీడియాకు తెలిపారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఈ అవకాశం ఉంటుందని, ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ప్రతీదీ ఖరీదై పోయింది.. ప్రధానంగా ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్‌కు వెళితే బోలెడంత ఖర్చవుతుందని బాధపడుతూ..ఆవేదన చెందుతున్న వారికి ఇదొక శుభవార్త.. కేవలం రూ.20లకే కన్సల్‌టేషన్ ఫీజుతో ప్రతీ నెలా ఆఖరి ఆదివారం రోగులకు తమ వైద్య సేవలు అందించేందుకు ఖమ్మంలోని ఓవర్ బ్రిడ్జి పక్కన, పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్‌లోని డా.కావ్య హాస్పిటల్స్ ముందుకొచ్చింది. రూ.20లతో ఏ వ్యాధికైనా కన్సల్‌టేషన్ చూడటం జరుగుతుందని హాస్పిటల్ మేనేజ్‌మెంట్ తెలిపింది. షుగర్, బీపీ, థైరాయిడ్, క్రిటికల్ కేర్, ఐసీయూ, జనరల్ వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.

# కంటి సమస్యలను అశ్రద్ధ చెయ్యొద్దు






వనం నాగయ్య, కెరటం న్యూస్

మానవుని శరీరభాగాల న్నింటిలోనూ కంటికి అత్యంత ప్రాధాన్యత ఉందనీ, అందుకే సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారని అక్షయ హాస్పిటల్ హాస్పిటల్ వైద్యులు అన్నారు. చైతన్య విద్యాసంస్థల అధినేత శ్రీధర్ ఆదేశాల మేరకు శ్రీ చైతన్య సీబీఎస్ఈ ఖమ్మం బ్రాంచ్ లో శనివారం ఖమ్మం నగరానికి చెందిన అక్షయ హాస్పిటల్ సహకారంతో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ... ప్రస్తుత వానాకాల సీజన్‌లో కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా వర్షాల సమయంలో కంటికి ఇన్‌ఫెక్షన్లు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా కండ్లు పొడిబారిపోవడం, ఎర్రగా మారిపోవడం, కంటి చూపు మందగించడం, తరచుగా కంటి వెంట నీరు కారడం లాంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు కంటి సమస్యలు ఉన్న వారు వైద్యుల సూచనల మేరకు వైద్యం అందుకోవాలని అన్నారు. జాగ్రత్తలు పాటించి కంటి చూపును కాపాడుకోవాలని వైద్యులు తెలిపారు. శ్రీ చైతన్య సీబీఎస్ఈ బ్రాంచ్ ఖమ్మంలో శనివారం అక్షయ హాస్పిటల్ సహకారంతో హెల్త్ ఇండియా క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీధర్, శ్రీవిద్య, చేతన్ మాధుర్, ప్రిన్సిపల్ నాగ ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్ సురేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ క్యాంపులో పాల్గొని వారి యొక్క కంటి పరీక్షను పరీక్షించుకున్నారు.